

# పాలపాము

- యస్. వివేకానంద

ఎనిమిదేళ్ల ప్రాయంలోనే ఇరవైయ్యేళ్ల కుర్రాడితో తాళి కట్టించుకుని పసుపు పారాణితో కుగ్రామంలో అడుగుపెట్టింది మంగతాయారు.

పసి వయసులోనే ఇంటెడి చాకిరీ చెయ్యటం, వ్యవసాయం పన్లు చేసుకునే భర్తకి టిఫిన్ కాడేజిలో అన్నం పట్టుకెళ్లటం... అత్త మామలకి సేవ చెయ్యటం తప్ప మరోటి తెలియని అమాయకురాలు మంగతాయారు.

మంగతాయారుకి ఇరవైయ్యేళ్లు వచ్చేసరికి ఆరుగురు పిల్లలకి తల్లయింది. ముప్పై నిండే లోగా పసుపు కుంకాలకి దూరమైన దురదృష్ట వంతురాలు.

కుప్ప నూర్పిడి రోజులు కావటాన మంగతాయారు మొగుడు కావలాకోసం పొలంలోనే రాత్రిళ్ళు వుంటూ వచ్చాడు. అకస్మాత్తుగా ఓ రోజు రాత్రి పొలంలో నిద్రిస్తుండగా పాము కరిచింది. ఆ విషయం తెల్సుకున్న తోటి వాళ్లు అతగాడిని మంత్రం వేయించటం కోసం గ్రామంలోకి తీసుకొస్తూండగానే 'హరీ' అన్నాడు.

గొల్లుమంది మంగతాయరు! నష్ట జాతకు రాల నేసి అయిన వారంతా ఆడి పోసుకున్నారు. ఈటెల్లాంటి మాటలతో కాకుల్లాగా పొడిచారు.

అష్టకష్టాలనుభవిస్తూ...పిల్లల్ని పెంచి పెద్దచెయ్యటం తప్ప మరోలోకం తెలియని మంగతాయారు పేరు కాలక్రమేణ మంగమ్మగా రూపాంతరం చెందింది.

ఆడపిల్లలు ముగ్గరికీ మంచి సంబంధాలు చూసి పెళ్లిళ్లు చేసింది.

పై చదువులకోసం మగపిల్లలు ముగ్గరూ పట్నాల కెగబాకారు.

ఆటు తర్వాత వుద్యోగాలొచ్చినయ్.. వాళ్లకు వివాహాలైనయ్.

రెక్కలొచ్చిన పక్షుల్లాగా ఎవరి దోవ వారు చూసుకున్నారు

మంగమ్మ ఒంటరిగ పల్లెటూళ్లో మిగిలింది! వృద్ధాప్యం ముంచుకొచ్చేసరికి...పిల్లల చదువులకీ, పెళ్లిళ్లకీ పొలం అమ్మగా చివరికి మూడెకరాల మాగాణి మిగిలింది. దీనితోపాటు మండువా లోగిలి పెంకుటి కొంప తనకాధారమైంది.

చాకిరి చెయ్యలేక పాడి గొడ్లని కూడా తెగ నమ్మేసింది. తన అవసరం కోసం ఓ గేదెని ఆవుని

మాత్రం వుంచుకుంది.

పెద్దకొడుకు విదేశంలో స్థిరపడితే...రెండవ అతడు బొంబాయిలో వుండిపోతే...మూడవవాడు హైదరాబాద్‌లో స్వంత ఇల్లు కట్టుకుని వ్యాపారాన్ని వృద్ధి చేసుకుంటూ అక్కడే వున్నాడు.

మంగమ్మకి మాత్రం పల్లె వదిలి పోబుద్ధి కాలేదు. ఎవరికి అవకాశం వున్నప్పుడు వాళ్ళొచ్చి చూసి పోతుంటారు.

మంగమ్మకి పొట్ట పొడిస్తే అక్షరం ముక్క రాదు. దేవుడి కీర్తనలను అపస్వరాలతో అచ్చు తప్పులతో పాడటం మాత్రం వచ్చు!

కొడుకో..అల్లుడో..ఎవ్వరైనా వుత్తరం ముక్క వ్రాస్తే...పోస్ట్‌మెన్ చేత చదివించుకుని సంతోషిస్తుంది.

కమ్మటి తిండి కాలుష్య రహితమైన వాతావరణం...స్వంత పొలం...ఎన్నో కలలు కంటూ బ్రతుకుతున్న మండువా లోగిలి పెంకుటింటిని వదలి వెళ్లటానికి మంగమ్మకి సుతరామూ ఇష్టం లేదు.

పొలం పని చూసుకోవటం...పాలు పితుక్కోవటం...ఇల్లంతా పేడతో అలకటం...పిడకలు చేసి సిమెంట్ చేయని ఇటుకలాటి గోడకి కొట్టటం... ఇంకా ఇంత వయసొచ్చినా హుషారుగా చెయ్యటం చూస్తూ— కడుపున పుట్టిన సంతానం ముక్కు మీద వేలేసుకుంటూ వుంటారు.

మంగమ్మకు ఇంత వయస్సు పైబడ్డా చిగురు వీడి ఎరుగదు— మందుబిళ్ల మింగాల్సిన అవసరం రాలేదు— సూదిమందు అంటే ఏమిటో తెలియని మనిషి మంగమ్మ.

ఎన్నోసార్లు కొడుకులొచ్చి తమ వెంట రమ్మన్నా... వెళ్లబుద్ధి కాలేదు— కారణం కన్నవాడి పట్ల ప్రేమాభిమానాలు లేక కాదు...కొన్ని ఏళ్లుగా ఆ పల్లెతో పెనవేసుకుపోయిన అనుబంధాన్ని దూరం చేసుకోవటానికి మనస్కరించలేదు— అంతే!

కంటి చూపు మందగించని మంగమ్మని చూస్తూ విస్తు పోతారంతా! గట్టి పదార్థాలను సైతం పట పట నమల గలిగిన గట్టిపళ్లు...స్వయంగా అన్నీ పన్లు చేసుకోగల శక్తి...భగవంతుడామె కిచ్చిన వరం అనిపిస్తుంది.

** ** **

సంక్రాంతి పండగ వారం వుందనగా...ఓ రోజు సాయంత్రం...మారుతి కారొచ్చి మంగమ్మ పెంకుటింటి ముందు ఆగింది.

వసారాలో స్తంభానికి ఆనుకుని కూర్చున్న మంగమ్మకి ఆగిన కారు దిగి ప్రహరీ దాటి వస్తున్న వ్యక్తిని చూస్తూ "వోరి వోరి నా డాకటరు మనవడా...రారా!...ఇదేన్రా రావటం...?" ఎదురెల్లి అక్కున చేర్చుకోబోయింది.

సుధీర్ వంగి బామ్మ కాళ్ళకి నమస్కరించాడు.

"నా తండ్రీ...నా బంగారు కొండ...నువ్వు అచ్చంగా నీ తాత పోలికే...ఎన్నాళ్లయిందిరా నిన్ను చూసి..."

చెంబులో నీళ్లు తెచ్చి మనమడి కాళ్లమీద పోసి ఆప్యాయంగా ఇంట్లోకి నడిపించింది.

పల్లెటూరు కావటాన...చిన్న కారు వూళ్లోకి రావటం కొత్త అన్పించటంతో...ఓ పదిమంది పిల్లలు...సుధీర్ కారు వెనకాలే పరుగెత్తుకుంటూ ఇంటిదాక వచ్చారు.

మనవడిని వెంటబెట్టుకుని మంగమ్మ ఇంట్లోకి వెళ్లటంతో...గుమ్మంలో నిలబడిన పిల్లలు తిరిగి ఇళ్లకెళ్లిపోయారు.

తోమిన ఇత్తడి గ్లాసుతో కుండలో మంచినీళ్ళు తెచ్చి అందిస్తూ "హైదరాబాదులో మన వాళ్లందరూ కులాసాయేనా...?" అడిగింది.

"అంతా బావున్నారే బామ్మా..."

"నువ్వేంటిలా ఇట్టా వచ్చావ్..."

"నిన్ను చూడాలన్పించింది...వచ్చేశాను..."

మంగమ్మ ఇంటికి కార్లో ఎవరో వచ్చారనే వార్త పల్లెంతా క్షణాల మీద తెల్సిపోవటంతో...ఎరిగిన ఆడ మగ అంతా వచ్చి వాలారు.

ఇంటిముందున్న తెల్లరంగు మారుతీ కారుని... దర్జాగా...టీవి వొలకబోస్తున్న సుధీర్‌ని మార్చి మార్చి చూస్తుండిపోయారు వచ్చినవాళ్లు.

"నా మూడోకొడుకు కొడుకు వీడు!— అంటే...నా మనమడు!— హైదరాబాదులో డాటరు గిరీ చేస్తున్నాడు— నన్ను చూడాలన్పించి అంతదూరం నుంచి కారేసుకొచ్చాడు..."

అక్కడ మూగిన వారందరికీ వివరాలు చెప్పింది మంగమ్మ.

ఆహా...అట్టాగా...అనుకుంటూ సంబరపడ్డ ఇరుగూ పొరుగూ అక్కణ్ణించి జారుకున్నారు.

"పండక్కు నువ్వు మాతోనే వుండాలి బామ్మా!— నిన్ను తీసుకెళ్లటానికే వచ్చాను..."కొయ్య కుర్చీలో రిలాక్సవుతూ అన్నాడు సుధీర్.

గ్రామానికి కరెంట్ వచ్చినా...డబ్బున్న ఒకరిద్దరి ఇళ్లకే కనెక్షన్లున్నయ్.

పొద్దు వాలటంతో తుడిచి వుంచిన హరికేన్ లాంతరు వెలిగించింది మంగమ్మ.

"నువ్వేమో ఎలుతురులో పుట్టి పెరిగినోడివైతివి... ఇక్కడి కొస్తే మనింటో గుడ్డి దీపమాయె..."మనుమడు ఎక్కడ ఇబ్బంది పడతాడోనని అంది.

"నువ్వీ వూళ్లో ఎట్లా వుంటున్నావే...నావంటి వాడికి ఒక్కరోజు వుండటం కూడా కష్టమన్పిస్తుంది..."

సుధీర్‌కి చెమట పోస్తున్నట్టు గమనించి మూలలో వున్న తాటాకు విసన కర్ర తెచ్చి ఇస్తూ విసురుకో మంది.

"స్వంత చేలో పంట...గడ్డ పెరుగు...ఏ పూట కాపూట పితికిన పాలు...దొడ్లో పండే తాజా కూరగాయలు... ఇవన్నీ మీ కెక్కడివిరా అబ్బాయ్?— నేను చూడు ఎంత ఆరోగ్యంగా వున్నానో..."

అవును! బామ్మ చెప్పే మాటల్లో ఎంతో నిజం వుంది అనుకున్నాడు సుధీర్.

"కాకపోతే...ఈడ నీకు కాఫీ...టీ...దొరకవు. సద్దన్నం ముప్పొద్దులా తింటానికి అలవాటు పడిన మాకు వాటితో అవసరం లేదుగా..."పక పక నవ్వింది.

సుధీర్ డ్రస్సు మార్చుకొచ్చి నులక మంచంమీద వెల్లకిలా పడుకున్నాడు.

"ఒరేయ్!— నువ్వు ముచ్చట్లు చెబుతూ వుండు... నేను చిటికెలో వంట చేసేస్తాను..."

కూర్చున్నదల్లా లేచి వెళ్లి పుల్లల పొయ్యి వెలిగించే ప్రయత్నంలో నిమగ్నమైంది మంగమ్మ.

** ** **

డ్రైవింగ్ సీట్లో స్టీరింగ్ ముందు సుధీర్...పక్క సీట్లో బామ్మ మంగమ్మ!

"ఒరే...నీతో వస్తున్నాననే మాటేగాని...నా ప్రాణమంతా గ్రామంలోనే వుంటుందిరా అబ్బీ!..."బైట ప్రపంచాన్ని వింతగా చూస్తూ అంది మంగమ్మ.

నవ్వేడు సుధీర్.

"నా పెళ్లయింది లగాయతు వూరొదిలిపెట్ట లేదంటే నమ్ము!— మొత్తానికి బయల్దేర తీశావ్..."

"బావిలో కప్ప లాంటిది కాదే బామ్మ జీవితం!... అన్ని చోట్లు చూడాలి..సరదాలు తీర్చుకోవాలి..."

"అది సరేరా...అక్కడ మీ నాన్న కట్టించిన ఇల్లు బావుంటుందా?—"

"ఇల్లు కాదు బామ్మా...అది బంగళా!..."

అర్థం కానట్టు సుధీర్ ముఖంలోకి చూచింది.

"అంటే...పేద్ద మేడన్నమాట!—"

ఆ మాట విని నోరెళ్ళ బెట్టింది మంగమ్మ!

మారుతి సిటీ పొలిమేరల్లో కొచ్చింది.

"అదేంట్రా...బస్సుమీద బస్సెక్కింది..."ఆశ్చర్య పోతూ అడిగింది.

"అదా! దాన్ని డబుల్ డెక్కర్ బస్సు అంటారు బామ్మా!—

అంటే ప్రయాణీకులు క్రింద, పై అంతస్తులో రెండు చోట్లా కూర్చోవచ్చన్నమాట..."

పరుగెత్తే బస్సులు...కార్లు...లారీలు...స్కూటర్లు... ఆటోలు...గుంపులు గుంపులుగా రోడ్లపై మనుష్యులను చూస్తూ ముక్కుమీద వేలేసుకుంది.

మలుపులు తిరిగిన మారుతి చివరికొచ్చి ఓ బంగళా ముందు ఆగింది!—

** ** **

"అది కాదే అమ్మాయ్!...ఇదేం పట్నమో!...పండగొస్తుంది కదా...ఇళ్ల ముందు ఆవుపేడతో కళ్లాపి చల్లినట్టు గానీ...రంగవల్లులు దిద్దటం గానీ...గొబ్బెమ్మలతో అలంకరించటం గానీ అవుపించదేం?... అసలు సంక్రాంతి పండగే లేదిక్కడ..."విస్తుపోయి

అంది మంగమ్మ.

"సిటీలో అలాంటి హడావుడేం కన్పించదు. మన పల్లెల్లో లాగ..."కోడలు జవాబిచ్చింది.

"అసలు ఇంట్లో మీ అవతారాలే నాకు నచ్చలేదు. పైగా, ఎబ్బెట్టుగా కూడా వుంది!- చక్కగా చీరె కట్టుకుని వళ్లంతా కన్పడకుండా...ఈ గౌను వేసుకు తిరగటమేమిటో?

...ఎవరైనా చూస్తే సిగ్గుగా వుండదూ?-" బుగ్గలు నొక్కుకుంటూ అంది మంగతాయారు కోడలితో.

"ఇక్కడ ఆడవాళ్లంతా ఇలాంటి డ్రస్సే వేసుకుంటారు ఇదే ఫాషను!..."బదులిచ్చింది మనుమరాలు.

"నువ్వేంటే..అబ్బాయిలాగ జుత్తు కత్తిరించుకున్నావ్...పూలు పెట్టుకుని జడెట్టా వేసుకుంటావ్?-"

"ఆ విషయం తర్వాత చెప్తా గానీ...నువ్వు మాతో పాటు టిఫిన్ చేద్దువు గాని రా బామ్మా!..వచ్చి డైనింగ్ టేబుల్ ముందున్న కుర్చీలో కూర్చో..."

"మీ ఇల్లు కూడా నచ్చలేదు..."ఇడ్లీ తింటూ మనసులో మాట బైట పెట్టింది మంగమ్మ.

"బామ్మా..వూరికే నస పెట్టకు..."అన్నాడు సుధీర్.

"లేకపోతే ఇంట్లోనే కక్కసు దొడ్డేమిటిరా...ఎవరైనా ప్రహరీ అవతల కట్టుకుంటారు గాని..."

బామ్మ అమాయకత్వానికి చుట్టూ వున్న వారంతా నవ్వేరు.

** ** **

నిద్ర లేచింది మొదలు...ఇంట్లో వారంతా... చాయ్‌నీళ్ల కోసం అల్లాడటం విచిత్రంగా తోచింది మంగమ్మకి. ముప్పొద్దులా కడుపు నిండా అన్నం తినకుండా...టిఫిన్లు...టీలు ఏమిటి చోద్యం కాకపోతే అనుకుంది.

పొద్దుటే గుమ్మపాలు తాగడానికి అలవాటు పడ్డ మంగమ్మ "అవునే...దొడ్లో గేదెలు అవుపించటం లేదు...మరి పాలెట్టా...?" అమాయకంగా కోడలిని అడిగింది.

బదులు చెప్పకుండా ఫ్రిజ్‌లోంచి పాల పాకెట్లు తీసి చూపించింది కోడలు.

"పొట్లాల పాలా..."పక పక నవ్వింది మంగమ్మ.

"సిటీలో అందరికీ గేదెలుండవు- చాలా మంది ఇలాంటి పాకెట్లే కొనుక్కుంటారు- అర్ధ లీటరు పాకెట్ ఆరు రూపాయలు!- నెలకోసారి డబ్బిచ్చి కార్డు కొంటాం- ఆ ప్రకారం కుర్రాడు ఇంటికొచ్చి పాల పాకెట్లు ఇచ్చి పోతుంటాడు- మనం నిద్ర లేవక ముందే కుర్రాడొచ్చి మన గేటుకి కట్టిన సంచిలో పాకెట్లు పడేసి పోతూంటాడు- తర్వాత ఆ సంచీలోని పాకెట్లనింట్లోకి తెచ్చుకుంటాం..."

అత్తగారికి బుల్లి వుపన్యాసమిచ్చింది!

"ఓరి మీ తెలివి బంగారమై పోనూ...సిటీలో అన్నీ విచిత్రాలే సుమా..."

మంగమ్మ మాటలు గొణిగినట్టన్పించినయ్ కోడలికి.

వచ్చి రెండు రోజులైనా కాలేదు...మంగమ్మకి తన పల్లెటూరిమీద గాలి మళ్లింది- పక్కింటి రాములమ్మ...గొడ్లకి మేత వేళకేస్తున్నదో లేదోనే దిగులు పట్టుకుంది.



## రవీనాటాండన్
### క్రొత్త ఎత్తులు

అక్షయ్ కుమార్‌తో దెబ్బ తిన్నాక, రెచ్చిపోయిన రవీనాటాండన్ అడ్డూ అదుపూ లేకుండా నచ్చిన ప్రతివాడితో తిరగడం మొదలెట్టింది. అడిగితే నా ఇష్టం అంటోంది. కెమేరా మెన్, కొరియోగ్రాఫర్‌లు కూడా ఆ లిస్టులో ఉన్నారు. ఇక సంజయ్‌దత్, గోవిందాల లాంటి హీరోలు సరేసరి. దున్నకున్న వాడికి దున్నుకున్నంత మహదేవ అన్నట్లుందట.

భోగి పండగరోజు ఇంట్లో అందరికంటే ముందుగ నిద్ర లేచింది మంగమ్మ.

వెంట తెచ్చుకున్న వేపపుల్లతో పళ్లు తోమింది. కాలకృత్యాలు తీర్చుకుంది.

ఇంట్లో అందరూ ఇంకా నిద్రపోతూనే వున్నారు.

పాల పాకెట్లు తీసుకురావాలని తలుపు తీసుకుని వీధి వాకిట గేటువైపు నడిచింది.

గేటుకి వేలాడుతున్న సంచీ అవుపించింది. వెన్నెల వెలుగులో సంచి బరువుగానే వున్నట్టన్పించటంతో పాలపాకెట్లు వచ్చి వుంటాయనుకుంది.

సంచిలో చెయ్యి పెట్టింది. మెత్తగా తగిలితే పాలపాకెట్లే అనుకుంది.

అప్పటివరకూ పాల సంచీలో ముడుచుకు పడుకున్న పాము...మంగమ్మ చెయ్యి వేడిగ తగలటంతో బుస్ మంటూ మేలుకుని కాటేసింది! సంచీలోంచి బైటికొచ్చిన పాము గేటుమీదుగా పాకుకుంటూ జర జర వెళ్లి చీకట్లో కల్సిపోయింది.

'పాము కరిచిందిరా...'గావుకేక పెడుతూ వెనక్కు తిరిగి వెళ్లబోయిన మంగమ్మ నురుగు కక్కుతూ నేలమీద పడిపోయింది.

ఇంట్లో వాళ్లందరూ మంగమ్మ కేకకి అదిరిపడి లేచి పరుగెత్తుకుంటూ బైటికొచ్చారు.

నురుగు కక్కుతూ నేలమీద పడి మెలికలు తిరిగి పోతున్న మంగమ్మని చూసి దిగ్భ్రాంతి చెందారు.

"పాల సంచిలో పాము ఎక్కడ్నించి వచ్చిందో తెలీదు...పాకెట్ల కోసం చెయ్యి పెట్టగానే కాటేసిందర్రా..."విషయం చెప్పి స్పృహ తప్పిన మంగమ్మ...మరి కొద్ది క్షణాల్లోనే మృత్యువుకి చేరువైంది.

అనూహ్యమైన సంఘటనకి గొల్లుమన్నారు ఇంట్లో వారంతా!



## సాక్షి శివానంద్
### ఊపు

తెలుగువాళ్లు అందాల్ని చూసి ఆనందిస్తారు అందుకే నాకు వాళ్లంటే చెప్పలేనంత ఇష్టం అంటోంది సాక్షి శివానంద్. అదే బాలీవుడ్‌లో అయితే చూడ్డంతో ఆగరు. అందుకే తెలుగు సినిమా వాళ్లకే ముందుగా అవకాశాలు ఇస్తున్నాను. నా శరీరంలో అందమైన వొంపుసొంపులు తెరమీద చూసుకుంటే ఎంత ముద్దుగా ఉంటాయో అంటోంది సాక్షి.